

# అర్థమనర్థం

— ఆకెళ్ళ శివప్రసాద్

డబ్బు సంపాదించవలసిందే. అవకాశాల విచ్చెనలు ఆసరాగా చేసుకుని సాధ్యమైనంత సంపా దించడం తప్ప పనికాదు.

కానీ–

డబ్బుకి డబ్బుని కలుపుకోవడం కోసం మానవీయ విలువలకి తిలోదకిలిచ్చిన నిరంజనరావు నా మిత్రుడు అన్న విషయం మర్చి పోయే ప్రయత్నంలో వున్నాను.

నిరంజనరావు నాకు చాలా ఏళ్ళుగా పరి చయం. ఇద్దరం ఒకే కంపెనీలో కొంతకాలం పని చేశాను. ఆ కాలంలోనే ఒకే రూంలో వుండే వాళ్ళం.

నిరంజన రావు నిత్యం అశాంతిగా వుండే వాడు. ముఖ్యంగా ఎలాంటి వారైనా కొత్తలో కొత్త నవ్వు మొహంతో కన్పించే జీతాల రోజు మరీ విచారంగా అయిపోయేవాడు.

"...ముష్టి ఎనిమిది వందల జీతం... ఇందులో నూట యాభై అద్దెకి, మూడొందలు తిండికి పోతుంది, చిల్లరమల్లర ఖర్చులకి ఓ యాభై తీసేస్తే మిగిలేది మూడొందలు... వెధవది మూడొందలు చొప్పున దాచి ఎప్ప టికి గొప్ప వాళ్ళ జాబితాలో చేరతాయ్..." అనేవాడు.

ఫార్చ్యూన్ పత్రిక వారో ఎవరో ప్రపంచంలో ఉండే గొప్ప వాళ్ళ లిస్టు ప్రతి సంవత్సరం తయారు చేస్తారట. అదేవిధంగా నిరంజన రావు తన సర్కిల్‌లో వున్న గొప్ప వాళ్ళ లిస్టు తయారు చేసుకుని, వీలు దొరికినప్పుడల్లా ఎనలైజ్ చేసేవాడు.

"వున్న దాంట్లో తృప్తి చెందాలిరా..." అంటే–

"...మధ్య తరగతి మనస్తత్వాన్ని మంట గలపా... వున్న దాంట్లో తృప్తి చెందితే దీపపు పురుగు వెలుగు చంద్రకాంతి అయిపోతుంది... తృప్తి పడడం అభివృద్ధికి అవరోధం..." జీతంలో మిగిలిన మూడు వందల్ని బ్యాంకులో వేస్తే వడ్డీ చాలా తక్కువ వొస్తుందని ఆఫీసులోనే అవసరమైన వాళ్ళకి ఎక్కువ వడ్డీకి ఇచ్చేవాడు.

కంపెనీలో జాయిన్ అయిన నెల రోజులకే 'మూన్‌లైట్‌బార్'లో సాయంత్రం ఉద్యోగం దొరికిందన్నాడు.

'మూన్‌లైట్ బార్' అప్పటికే అర్ధనగ్నం గానూ, పూర్తి నగ్నంగానూ క్యాబరే డ్యాన్సులు నిర్వహించినందుకు రెండు మూడు

ప్రఖ్యాత రచయిత మున్షీ ప్రేమ్ చంద్‌ను ఒక అభిమాని, ఓ సాహిత్య సభలో అడిగాడు– "మున్షీజీ! మీరు ఏ కలంతో, ఎటు వంటి కాగితాలపై రచనలు చేస్తారు?"

అందుకు ప్రేమ్‌చంద్ పకపక నవ్వారు.– "అంతకు ముందు ఏమీ వ్రాసి ఉండని కాగితాలపై నేను రచనలు చేస్తాను– అంటే ఆ కాగితాలు ఖాళీగా ఉండాలి! ఇక పెన్ను విషయానికొస్తే, నేను ఏ పెన్నునైనా ఉపయోగిస్తాను. అయితే దీని పాళీ మాత్రం చిట్లిపోయి ఉండకూడదు– మంచి స్థితిలో ఉండాలి! అయినా సోదరా, రచనలు చెయ్యగలిగిన సత్తా ఉండడం ముఖ్యంగానీ, ఈ కలాలూ, కాగితాల నాణ్యతతో ఏమంత పని ఉండదు!" అన్నారు.

ఆరోజుల్లో మున్షీజీ, అప్పట్లో విరివిగా వాడబడే 'జి–నిబ్' అనే పాళీని తన కలానికి ఉపయోగించేవారు. తరుచుగా ప్రేమ్‌చంద్ పెన్ను పాళీతో, తన పళ్లలో అడ్డుబడ్డ ఆహార పదార్థాల చిన్న చిన్న ముక్కలను తొలగిస్తూ ఉండేవారు! అందువలన ఆయన పెదాలు ఎప్పుడూ సిరా మరకలతో ఉండేవి. ఆ మరకలను చూసి మిత్రులు నవ్వితే, తాను కూడా నవ్వేరు మన్షీజీ!

– కోడిమెల శ్రీరామమూర్తి

సార్లు మూసేయడంతో నగరంలో 'ప్రసిద్ధి' చెందింది.

"...అంతలా ఆ బార్‌లో పని చేయవలసిన అవసరం ఏముందిరా?" అని అడిగాను.

"...అవసరమంటే... అవకాశం వచ్చింది... అంతే..." అని జవాబు ఇచ్చాడు.

ఆఫీసులో ఆ మర్నాడే నిరంజనరావు దగ్గర బంధువు ఒకరు హాస్పిటల్లో చేరినట్టు సెంటిమెంట్ కథ వినిపించేశాడు. కేవలం సెంటిమెంట్ కథకే పర్మిషన్ ఇచ్చారన్నది అనుమానించదగ్గ విషయమే. సాయంత్రం నాలుగు గంటలకి ఆఫీసు వదిలేసేవాడు.

మూన్‌లైట్ బార్‌లో జేరిన వారం రోజులకి ఓ రాత్రివేళ నిరంజన్ రావుతోపాటు మందు వాసనా రూంలోకి ప్రవేశించింది. డబ్బుని ఖర్చుపెట్టి నిరంజనరావు మందు తాగడమే?

ఇంపాజిబుల్!

"...మన మేనేజరు వచ్చాడురా... పార్టీ అన్నాడు... కంపెనీ కావాలన్నాడు... ఇంక్రిమెట్లు ఇచ్చేనెల కదా.. రెండు పెగ్గులు వేసుకున్నాను..." అని మర్నాడు ఉదయం చెప్పాడు.

మా మేనేజర్ నిరంజనరావు బార్‌లో కనబడిన రోజు లగాయతు నిరంజనరావుకి ఏ అడ్డూ అదుపు లేకుండా పోయింది. వాటి ఇష్టం వచ్చిన సమయంలో ఆఫీసుకి వస్తున్నాడు, ఇష్టమున్నప్పుడు బైటకి వెళ్ళిపోతున్నాడు.

ఆ నెలలో వచ్చే ఇంక్రిమెంట్లలో నాకు కేవలం ఏభై రూపాయలు రికమెండ్ చేస్తే నిరంజనరావుకి నాలుగు వందలు రికమెండ్ చేసినట్టు తెలిసింది.

ఆ సాయంత్రమే–

"...నువ్వూ రారా... రెండు పెగ్గులు పోయిస్తే... నీకూ రెండు వందలు రికమెండ్ చేస్తాడు..." అన్నాడు.

క్షణం ఆశ కలిగింది. మరుక్షణమే కర్మ సిద్ధాంతం గుర్తుకువచ్చింది. కడివైతే కడివెదు నీళ్ళు. గరిటైతే గరిటెడు నీళ్ళు. అంతే. ఇంక్రిమెంట్ వచ్చిన రోజున నా ఏభై రూపాయల్లో మార్పు లేదు. నిరంజనరావుకి ఆరొందలు వచ్చింది.

"ఆరొందలా?" ఆశ్చర్యంగా అడిగిన నాతో–

"...అసలు ఎనిమిది వందలు ప్రామిస్ చేశాడు... ఎక్కడో తెలుసా?... గుడ్డల్లేని క్యాబరే డ్యాన్సర్ బెడ్‌రూంలోకి దూరుతున్నప్పుడు.... ఆరొందలే ఇచ్చాడు 'అది' సరిగ్గా 'కిక్' ఇవ్వలేదని..." అదోరకంగా నవ్వుతూ అన్నాడు.

ఆ తరువాత నెలలో మా కంపెనీకి రాజీనామా ఇచ్చి మరో కంపెనీలో జాయిన్ అయ్యాడు. బార్‌లో పరిచయం అయిన వ్యక్తి రెండువేలకి ఏదో కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వేయించాడుట. అక్కడవున్నా మూన్‌లైట్ బార్‌లో పనిచేసేవాడు.

"...ఎలా మ్యానేజ్ చేస్తున్నావురా..." అని అడిగానోసారి–

ప్రపంచపు లొసుగులు పట్టేసినట్టు నవ్వేస్తూ–


"...లోకంలో బలహీనతలు అన్నిచోట్లా వున్నాయ్... మగాడికి ఆడమనిషిని సృష్టించి పై వాడు గొప్ప మేలు చేశాడులే నాలాంటి వాళ్ళకి..." అన్నాడు నవ్వుడూ.

ఆ కంపెనీలో జాయిన్ అయిన రెండు నెలలకే రిజిష్టర్ ఆఫీస్‌లో పెళ్లి చేసుకుంటున్నానంటూ వచ్చాడు.

"...ఎవ్వరా అమ్మాయి?"

"...మా కంపెనీలో, పర్సనల్ ఆఫీసర్ కూతురు"!

ఖర్చు దండగని రిజిష్టర్ మ్యారేజ్‌కి ఒప్పిం






చాదుట.

నిరంజనరావు భార్య శశిరేఖ అమాయకంగానూ, అందంగానూ కన్పించింది. నిజం చెప్పొద్దు, పర్సనల్ ఆఫీసర్ కూతురు అనే సరికి అనవసరంగా ఓ అనాకారి రూపాన్ని ఊహించుకున్నాను.

చూడ ముచ్చటగా అణుకువగాను వుండే అమ్మాయిలా అన్పించింది. పర్సనల్ ఆఫీసర్‌కి ఒక్కత్తే కూతురు అవ్వడంవల్ల ఆస్తి అంతా ఆమె పేరుమీదే వుంది.

అప్పటికే పి.జి పూర్తి చేసినా 'గృహిణి' గానే వుండడం ఇష్టం అన్న విషయం చెప్పింది. కానీ నిరంజనరావు ఊహలు వేరుగా వున్నాయ్. "...దాని మొహం దానికే తెలుసు... బోలేడు ఆస్తి వుందిగా అంటోంది... తృప్తిపడితే మనుగడ లేదు..." అంటోనే ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఆమెకి ఉద్యోగం వేయించాడు.

మధ్యలో ఓ పాప పుట్టాక శశిరేఖ ఉద్యోగం మానేస్తానంది.

లాభం లేదని చెప్పాడు నిరంజనరావు. పాపని క్రెచ్‌లో వేశారు.

సొలుసరి ఆదాయం వగైరాలు చెప్పి ఆమె చేత ఉద్యోగం చేయించాడు. ఆమె ఉద్యోగం అయిష్టంగానే చేస్తున్న సమయంలోనే నాకు విజయవాడ ట్రాన్స్‌ఫరయింది.

విజయవాడ నేను వెళ్ళే సమయానికి నిరంజనరావు బార్‌లోనే వున్నాడు. ఆ నోట ఆ నోట విన్న మాట నిజమైతే బార్‌లో అతనికి కొంత షేరుకూడా వుంది. క్యాబరే డ్యాన్సర్లకి 'అన్ని' వ్యవహారాలు అతనే చూస్తున్నాడు. 'లయసన్' అని అందమైన పేరు పెట్టుకున్నాడు.

విజయవాడ చేరాక నా వ్యాపకాలతో నాకు సరిపోయేది.

నాల్గుగైదు ఏళ్ళు ఇట్టే గడిచిపోయాయి.

నిరంజనరావు మధ్యలో ఓసారి బంజారాహిల్స్‌లో ఇల్లు కట్టినట్టు అడ్రస్ ఇస్తూ ఉత్తరం రాశాడు. నేను అభినందనలు పంపాను కానీ హైదరాబాద్ వెళ్ళే అవకాశం రాలేదు.

ఇన్నాళ్ళకి– మా బంధువుల్లో పెళ్ళి అవుతుందంటే కదలక తప్పింది కాదు. వధువు, వరుడు ఇద్దరూ దగ్గరి బంధువులే.

మేనమామ హోదాలో పెళ్ళి కూతురిని బుట్టలో తీసుకువచ్చి పెళ్ళి పీటల దగ్గర కూర్చోబెట్టి, అలుపు తీర్చుకుంటుంటే– "...హల్లో.." అన్న కంఠం విన్పించింది.

అటు చూశాను. శశిరేఖ.

ఆమెని చూసేసరికి నిరంజనం కోసం కళ్ళు వెతికాయి.

"...వాట్ ఎ సర్‌ప్రైజ్!...నేనేమీ ఇంటికి వద్దామనుకుంటున్నాను..."

పై జేబులో వున్న అడ్రస్ కాగితం బైటకి తీస్తూ అన్నాను.

శశిరేఖ అదోలా నవ్వింది. ఆడవాళ్ళ నవ్వులో అర్థాలు వెతకడం కష్టం.

"...నిరంజనరావు రాలేదా?" నా మాట వినిపించుకుదో లేదో అటుగా వస్తున్న మా రవీంద్రనాధ్‌ని–

"...హల్లో..." అని పలకరిస్తూ అటు కదిలింది.

నేనో పెళ్ళి హడావిడిలో పడిపోయాను. దూరంగా కన్పించి నప్పడల్లా గమనించాను అదే రూపం. అదే రంగు. నాణ్యమైన పట్టు చీరలో, పెదాలకి లిప్‌స్టిక్‌తో–

పోనీ టైయిల్ తోకచుక్కలా వేలాడుతోంది.

భోజనాల తంతు పూర్తయినికా శశిరేఖ కోసం చూశాను. ఆమె అప్పటికే వెళ్ళిపోయినట్టుంది. ఎక్కడా కన్పించలేదు.

అటుగా వస్తున్న రవీంద్రనాధ్‌ని–

"...శశిరేఖ ఎక్కడా?" అని అడిగాను.

"...వెళ్ళిపోయిందేమో!..." అటు ఇటు చూస్తూ అన్నాడు.

"...బంజారాహిల్స్‌లోనే వుంటోంది..." అడిగాను.

"...నిరంజన్‌రావుతో వున్నప్పుడు అక్కడే వుండేది...ఇప్పుడు మలక్‌పేటలో వుంటోంది..."

"...మలక్‌పేటలోనా?...అక్కడేమైనా కొత్త యిల్లు కొన్నాడ నిరంజనరావు?"

"...కాదు...శశిరేఖ విడిగా వుంటోంది!"

"...విడాకులా?"

"...అలాంటిదే అనుకో!... ఇంకా లీగల్‌గా కాలేదు..."

"...ఏం?"

"... పెళ్ళి పందిరిలో ఇలాంటివి బాగోవు...బయటకు పద!ఇద్దరం బయటకు దారితీశాం."

"...శశిరేఖ తండ్రి పోయాక నిరంజనరావు అంత ఆస్తికి అధిపతి అయ్యాడు...కానీ తృప్తి చెందని మనిషి.. ఇంకా ఆస్తి కలుపుకోవాలని ఎవరో 'విడో'తో సంబంధం పెట్టుకున్నాడు... ఏమీ చేయలేక శశిరేఖ బైటకి వచ్చేసింది... "

"మరి ఆమె జీవిత ఎలా?"

"...ఉద్యోగం చేస్తోంది...."

"శశిరేఖ అడ్రస్ తెలుసా!..." రవీంద్రనాధ్ ఎడ్రస్ యిచ్చాడు. కానీ ఆమెని ఎలా పలకరించాలి?– నిరంజన్‌రావు ఎడ్రస్ కాగితం జేబులో విషపు పురుగు కదులుతున్నట్టు అన్పించి నలిపి బయటకు విసిరేశాను!!!

◆



**కరిష్మా చెల్లి ఆరంగ్రేటం**

రాజ్ కపూర్ మొదటి మనవరాలు కరిష్మాకపూర్ ఇప్పుడు ఇండియాలో నెం. 1 తార ఆమె బాటలోనే ఇప్పుడు ఆమె చెల్లి కూడా నడవనుంది. దర్శకుడు రాకేష్ రోషన్ కొడుకు తన రంగప్రవేశం కోసం తీస్తున్న హిందీ చిత్రంలో ఆమె హీరోయిన్ గా బుక్ అయింది. కానీ ఆమె కూడా ఆమె అక్క పరిధిలోనే నెంబర్ వన్ తార అవుతుందా లేదా అన్న విషయం వేచి చూడాల్సిందే.


**రూ. 2,50,000/-ల విలువగల బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి: హీరోహొండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:

మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై సూచించిన నమూనాలో వలె కాంపిటీషన్ పోస్ట్‌కార్డ్/ఎన్వెలప్/ఇన్‌లాండ్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 33 రావాలి.

ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 10 రోజులలోగా ఆర్డినరీ మెయిల్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (AJSVP)**

POST BOX No: 14, NEW DELHI-110 008